**GOVERNMENT DEGREE COLLEGE NARSAMPET**
WARANGAL DISTRICT (RURAL) TELANGANA STATE
Email: wgl.jkc.nspt@gmail.com; Mob. 9849551559

## A Report on

# "Life Saving Capsules – First Aid"

## A One Day Workshop organized by IQAC GDC NARSAMPET

1. The NSS Volunteers (10) and the Principal, Lt. Dr. B. Chandramouli have actively participated in Blood Donation Camp held at Narsampet on 11-08-2019. They have donated a packet of blood each in Blood Donation Camp.
2. All the Faculty members and Principal (17) have enrolled membership in Indian Red Cross Society (IRCS). They are ready to participate in the IRCS activities.
3. One day Training Programme on "**Life Saving Capsules – First Aid**" is organized by DRC-IQAC Government Degree College, Narsampet in association with Indian Red Cross Society, IMA Narsampet & under the auspices of the District Collector, Warangal Rural Smt. M. Haritha garu on **20-09-2019** at college premises.

While addressing the gathering, the Chief Guest of the programme Dr.Madhusudhan, DM&HO, Warangal Rural said that it is the responsibility of every individual to save the life of the person who is in life risk. Hence it is essential to get awareness about the tips of Live Saving. He told that the students should get trained by Indian Red Cross Society through programmes like this.

The Special Guest Dr. Vijaychander Reddy, National member of IRCS explained in detail about the services and duties of Red Cross Society during life risk due to natural calamities or accidents. He informed that Junior Red Cross (JRC) Membership is meant of School & Intermediate level and Youth Red Cross (YRC) is for Degree college students. He informed the audience about how Thalasamia patients are diagnosed in the clinic. He told that latest equipment to absorb iron content in body is available in Warangal District, which prolongs the life span of Thalasemia patients.

The Guest of Honour Dr. L. Vidyasagar Reddy, philanthropist and CPDC Member told the audience that 'Blood Bank' has been established in Narsampet which is useful to the inmates of the town. He informed that Blood Donation Camp was organized recently and awareness programmes are being conducted to enlighten youth regarding life saving tips.

Lt. Dr. B. Chandramouli, Principal& President of the Programme expressed his gratitude to the Indian Red Cross Society and the Guests for choosing this college to organize such a good and useful programme.

Sri G. Ramana, State Coordinator, Youth Red Cross Society & Disaster Management delivered extension lecture to the students who came from difference Degree Colleges of Narsampet through hands-on training regarding Life Saving techniques. He encouraged and inspired the youth to become members in IRCS and extend their Social Services in Life Saving and other dangers.

Other guests Saraiah, CPDC Member, Raj Kumar, Faculty members Dr. A. Srinath, DRC-IQAC Coordinator, L. Satyanarayana, Dr J. Lakan Singh, Dr. B. Vishnu Kumar, J. Rajeeru, M. Sammaiahg, P. Tyagaiah, G. Prasoona, G. Srinivas, B. Ramesh, Poorna Chander, Non-teaching staff A. Murali, Kamalakar, Mahender, Balakomuraiah, and the faculty from Sidhartha Degree College, Matru Sri Junior College, Ramakrishna Degree College, Bhadruka Degree College, Girnibavi, and others actively participated in the programme.

PRINCIPAL
Govt. Degree College
Narsampet, Warangal-506 132

(Dr. A. Srinath)
Coordinator of IQAC

(Dr. B. Chandramouli)
PRINCIPAL &
Chairperson of IQAC


INDIAN REDCROSS SOCIETY NARSAMPET
WARANGAL DISTRICT (RURAL)
Welcomes to
One Day Training Programme on LIFE SAVING CAPSULES
On 20-09-2019
Organized by : INDIAN RED CROSS SOCIETY, Telangana State, IMA Narsampet and under
Hon'ble District Collector & Magistrate
In Association With :
DRC-IQAC Government Degree College,
Chief Guest: Dr.Madhusudhan DM&HO,Conveynor IRCS, Warangal Rural.
Special Guest : Dr. Vijya Chandar Reddy, National IRCS Member.
AUDIOTRAK

INDIAN REDCROSS SOCIETY NARSAMPET
WARANGAL DISTRICT (RURAL)
Welcomes to
One Day Training Programme on LIFE SAVING CAPS LES - FIRST AID
DRC-IQAC Government Degree College




రోడ్డు వెడల్పు కార్యక్రమానికి సహకరించిన వ్యాపారులకు, భవన

కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# ప్రధమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలి

నర్సంపేట, సెప్టెంబర్ 20, (ప్రజాతంత్ర విలేకరి) : ప్రథమ చికిత్సపై అవగాహణ కలిగి ఉండాలనీ నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తిని చంద్రమౌళి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా వనరుల కేంద్రం ఐ క్యు ఏసీ ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో లైఫ్ సేవింగ్ క్యాప్సూల్స్ ప్రధమ చికిత్స అనే అంశంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జాతీయ కమిటీ సభ్యుడు డాక్టర్ విజయేందర్ రెడ్డి, వరంగల్ రూరల్ డీఎం అండ్ హెచ్వో డాక్టర్ మధుసూదన్, నర్సంపేట ఐఎంఏ అధ్యక్షుడు లెక్కల విద్యాసాగర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తిని చంద్రమౌళి మాట్లాడుతూ ప్రాణం అత్యంత విలువైనది అని ఆపదలో ప్రథమ చికిత్స ప్రాణదాతతో సమానమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు ఐ ఆర్సికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ కమిటీ సభ్యుడు డాక్టర్ విజయ చందర్రెడ్డి ఇండియన్ రెడ్ క్రాస్ గురించి వివరించారు. జూనియర్ రెడ్ క్రాస్, యూత్ సభ్యులుగా ఇంటర్, డిగ్రీ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. డిఎంఅండ్హెచ్వో మధుసూదన్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ, ఆపదలో ఆదుకోవడం, సహాయపడడం అనే అంశాల పట్ల శిక్షణ పొంది సేవ చేయుటకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. లెక్కల విద్యాసాగర్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తిని చంద్రమౌళి

మాట్లాడుతూ నర్సంపేట ఏరియా ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంకు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రక్తదాన శిబిరం కూడా నిర్వహించామని అని అన్నారు. ప్రధమ చికిత్స చుట్టుపక్కల గ్రామాల వారికి అందిల్చఆలనీ ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనాథ్, సత్యనారాయణ, లకన్సింగ్, విష్ణు కుమార్, సమ్మయ్య, నరేందర్, రాజీరు, గంగిశెట్టి శ్రీనివాస్, రమేష్, త్యాగయ్య, ప్రసూన, పూర్ణచందర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్ధార్థ డిగ్రీ కళాశాల, కె ఎస్ ఆర్ మహిళా కళాశాల, రామకృష్ణ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి ప్రథమ చికిత్స అందించాలి




సదస్సులో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మధుసూదన్

- రెడ్ క్రాస్‌సొసైటీ సేవలో యువత పాలుపంచుకోవాలి
- డీఎంఅండ్‌హెచ్‌వో మధుసూదన్

**నర్సంపేట, సెప్టెంబరు20:** ఆపదలో ఉన్న వారికి ప్రథమ చికిత్సను అందించేం దుకు యువకులు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (డీఎంఅండ్‌హెచ్‌వో) మధుసూదన్ అన్నారు. నర్సంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి అధ్యక్షతన రెడ్ క్రాస్ సొసైటీ నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కా పాడేందుకు ప్రథమ చికిత్స అందించడం అం శంపై శుక్రవారం అవగాహన సదస్సును ని ర్వహించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌వో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడి రక్త స్రావం సమయంలో చేతి రుమాలు తో కట్టు కట్టి రక్తం పోకుండా నిలిపి వేయ డం, చేతులు, కాళ్లు విరిగిన వారికి అట్టము క్కలు, కర్ర ముక్కలతో కట్టుకట్టి ప్రథమచికిత్స చేస్తే వారికి మేలు చేసిన వారవుతారన్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే ల క్ష్యం ఎంచుకున్న వారే రెడ్‌క్రాస్ సొసైటీలో స భ్యులుగా చేరుతున్నార న్నారు. రెడ్‌క్రాస్ సొసై టీ నిర్వహించే సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రె డ్‌క్రాస్ సొసైటీ కన్వీనర్ డాక్టర్ విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ 1963లో ఎంద్రి డొనాంట్ అనే వ్యక్తి జనసీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి యుద్ధంలో గాయపడిన సైనికులకు వైద్యసేవలు అందించారన్నారు. 1920లో మనదేశంలో పార్లమెంటరీ చట్టం ద్వారా రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటైందన్నారు. గవర్నర్, రాష్ట్రపతి నుంచి జిల్లా కలెక్టర్లు, డాక్టర్లు ఈ సొసైటీకి అధ్యక్షులు, కన్వీనర్‌లుగా కొనసాగుతున్నారని తెలిపారు. మానవత్వ విలువలు, సేవాభాగం కలిగిన వారు సొసైటీలో సభ్యులుగా చేరి సేవలందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కన్వీనర్‌గా డీఎంఅండ్‌హెచ్‌వో మధుసూదన్, కమిటీ సభ్యులుగా ఐదుగురు పనిచేస్తున్నారన్నారు. అందులో నర్సంపేట నుంచి డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, పరకాలకు చెందిన విద్యాసాగర్ సభ్యులుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా హన్మకొండలో బ్లడ్‌బ్యాంక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి బ్లడ్‌బ్యాంక్ ద్వారా ప్రతీ నెలా ఉచితంగా రక్తం అందించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధిగ్రస్తులు సకాలంలో రక్తం అందకపోతే ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. యువకులకు 16 అంశాలపై రెడ్‌క్రాస్ సొసైటీకి చెందిన ట్రైనింగ్ కో ఆర్డినేటర్ రమణ శిక్షణ తరగతులను నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో మహేంద్రన్, ప్రిన్సిపాల్ చంద్రమౌళి, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, సొల్తి సారయ్య, శానబోయిన రాజ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరిన్ని ఈవెంట్ల కోసం
మీ స్మార్ట్ ఫోన్ నుండి
ఈ క్యూఆర్ కోడ్‌ను
స్కాన్ చేయండి.

సదా మీ సేవలో...
ఆంధ్రజ్యోతి

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !

పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.

సంప్రదించగలరు :

వరంగల్ రూరల్

Warangal ACO - 9985410955
Wardhannapet SR - 9030847926
Parkal SR - 9949653616
Narsampet SR - 9849383474

# మానవత్వంతో కూడిన సేవలందించడమే లక్ష్యం

## రెడ్‌క్రాస్ సొసైటీ జాతీయ సభ్యుడు విజయ్‌చందర్‌రెడ్డి




మాట్లాడుతున్న విజయ్‌చందర్‌రెడ్డి

**నర్సంపేట, న్యూస్‌టుడే:** మానవత్వంతో కూడిన సేవలందించడమే ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ లక్ష్యమని ఆ సొసైటీ జాతీయ కమిటీ సభ్యుడు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా వనరుల కేంద్రం (డీఆర్‌సీ), ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ(ఐఆర్‌సీ), ఐక్యూఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం డిగ్రీ విద్యార్థులకు లైఫ్ సేవింగ్ క్యాప్సుల్స్-ప్రథమ చికిత్స అనే అంశంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రెడ్‌క్రాస్ సొసైటీ సంస్థ 190 దేశాల్లో సభ్యత్వం కలిగి ఉందన్నారు. హన్మకొండలోని రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో అన్ని గ్రూపుల రక్తం యూనిట్లను అందుబాటులో పెడుతోందన్నారు. సంస్థ నుంచి జిల్లాలో 280 మంది తలసేమియా వ్యాధిగ్రస్థులకు ఉచితంగా రక్తం ఎక్కిస్తున్నట్లు చెప్పారు. వరంగల్ రెడ్‌క్రాస్ సొసైటీ దక్షిణ భారతదేశంలో మొదటి సారిగా ఆధునిక వైద్య పరికరాలను తెప్పించి తలసేమియా వ్యాధిగ్రస్థులకు సేవలందిస్తున్నట్లు వివరించారు. ఇంటర్మీడియేట్ విద్యార్థులు జూనియర్ రెడ్‌క్రాస్ (జేఆర్‌సీ), డిగ్రీ ఆపై కోర్సులు చదివే విద్యార్థులకు యువ రెడ్‌క్రాస్ (వైఆర్‌సీ)లుగా సభ్యత్వం ఇస్తామన్నారు. జిల్లా వైద్యాధికారి, రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ మధుసూదన్ మాట్లాడుతూ విపత్తులు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా అధిగమించాలో తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఐఆర్‌సీ సభ్యత్వం తీసుకోగా వారికి సభ్యత్వం రశీదును విజయచందర్‌రెడ్డి, మధుసూదన్, ఐఆర్‌సీ సభ్యులు అందజేశారు. ఐఆర్‌సీ హైదరాబాద్‌కు చెందిన రాష్ట్ర సమన్వయకర్త రమణ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఐఆర్‌సీ జిల్లా బాధ్యులు విద్యాసాగర్‌రెడ్డి, మోహన్‌రావు, కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి, ఎన్నారై రాజ్‌కుమార్, జిల్లా ఉప వైద్యాధికారి మహేంద్రన్, మాస్ మీడియా అధికారిణి స్వరూపరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.